తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
29 మార్చి 2025
పేజీలు : 8





# కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముస్లింలకు అండగా ఉంటుంది

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

## మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముస్లింలకు అండగా ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం రోడ్డులో గల మఖ్ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్నారు. ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠినమైన దీక్షతో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఇమామ్ ముఫ్తి అస్రార్ కోరిన విధంగా జిల్లా కేంద్రంలో ముస్లిం బాలికల అరబిక్ పాఠశాలను విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో మాట్లాడి స్థలం మంజూరు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీర్ రెడ్డితో మాట్లాడతామని అన్నారు. రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పార్టీ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్, శబరినాథ్, రావుల రాంబాబు, ఆలేటి మాణిక్యం, గుణగంటి వంశీ, ఆయుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ..

## ఈ నెల 31లోపు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం, మార్చి 28 (జనంసాక్షి)**
2024-25 ఆర్థిక సంవత్సరానికి మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను వడ్డీపై వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ 90 శాతం రాయితీ కల్పించిందని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను వడ్డీపై వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ 90 శాతం రాయితీ కల్పించిందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఆస్తి పన్ను, వడ్డీతో సహా ఒకేసారి చెల్లిస్తే వడ్డీలో 10 శాతం

మిగతా 2లో

# మూతపడ్డ త్రాగు నీటి శుద్ధి కేంద్రం?

- ✧బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రం
- ✧ త్రాగునీటికి అవస్థలు పడుతున్న గ్రామస్తులు
- ✧గతంలో నీటి శుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా అందిస్తున్న బోరును సొంత పొలానికి వాడుకుంటున్న రైతు..?
- ✧గ్రామంలో స్కీం బోర్డ్ ఉన్నప్పటికీ వాడుకోవడంలో అధికారులు అలసత్వం..!
- ✧ప్రజల త్రాగునీటి సమస్యను పట్టించుకోని సంబంధిత అధికారులు.

**పెన్ పహాడ్ మార్చి 28 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని జల్మల కుంట తండా గ్రామపంచాయతీలో నీటి శుద్ధి కేంద్రం ఆరు నెలలుగా మూతపడడంతో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. ఈ నీటి శుద్ధి కేంద్రాన్ని గత సర్పంచ్ దీరావత్ రేచల్ నాగేందర్, గ్రామ జనాభాను బట్టి 200 మంది సభ్యులను ఏర్పాటు చేసి ఒక్కొక్కరి దగ్గర తాత్కాలికంగా కొంత డబ్బులు సేకరించి 2021లో బాలవికాస్ స్వచ్ఛంద సేవ సంస్థకు డిపాజిట్ చేయడంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ మరికొంత నిధులను కలిపి నీటి శుద్ధి కేంద్రానికి కావాల్సిన మెటీరియల్ను అందించారు. గ్రామ పంచాయతీ ద్వారా గ్రామంలో ఒకగదిని ఏర్పాటు చేసి మైంటైన్స్ కోసం ఆ గది వద్ద ఐదు రూపాయల కాయిన్ బాక్స్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు శుద్ధ జలాలు అందించడం కోసం నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న 13 గుంటల భూమిలో రైతు పొలంలో ఏర్పాటుచేసిన బోర్ ద్వారా ఈ నీటి శుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా చేస్తూ గ్రామస్తులకు త్రాగు నీటిని అందించడం జరిగింది. వానాకాలం పంటలు సాగు చేసిన తర్వాత గ్రామానికి చెందిన ఆ రైతు బోరు తన సొంత భూమిలో తాను వేసిన బోరని ఆ బోరు నీటిని తన సొంత పొలానికి మళ్ళించుకోవడంతో ఈ నీటి శుద్ధి కేంద్రం మూతపడింది దీంతో గ్రామస్తులు సమీప ప్రాంతాల్లోని గ్రామాలైన గూడెపుకుంట తండా, ధూపహాడ్, గడ్డిపల్లి, గాజుల మల్కాపురం, మాచారం, పెన్ పహాడ్, లింగాల గ్రామాలను శుద్ధనీటి జలాల కోసం ఆశ్రయిస్తున్నారు దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతా జరుగుతున్న గ్రామపంచాయతీలో గతంలో మరో స్కీమ్ బోర్ వేసి వృధాగా ఉన్న ఆ బోర్ నీటిని ఉపయోగించు కోవడంలో సంబంధి అధికారులు విఫల మయ్యారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల వైఫల్యం వల్ల గ్రామస్తులకు శుద్ధ జలాలు అందడం లేదు తమకు మంచినీటిని అందించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీలో నిధులు లేనందు వల్ల తాము ఏమి చేయలేమని గ్రామ కార్యదర్శి చెప్తున్నారని, వాస్తవంగా గత సంవత్సర కాలంగా గ్రామాలకు నిధులు




లేకపోవడంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే స్థానిక పరిపాలన అధికారులు ఇబ్బందులు పడుతున్నారు, కానీ జిల్లా, మండల స్పెషల్ అధికారులు మండల స్థాయి నుండి ప్రత్యేక నిధులు సుమారు 60 వేల రూపాయలు కేటాయిస్తే వృధాగా ఉన్న బోరుకు పైప్ లైన్, స్టార్టర్లు, మోటర్ ఏర్పాటు చేసి నీటి శుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా చేయగలిగితే తిరిగి నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రజలకు శుద్ధ జలాలు అందుతాయని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులకు గత ఆరు నెలల నుండి చెబుతున్న నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో వృధాగా ఉన్న స్కీం బోరు ద్వారా నీటిని సరఫరా చేసి తమకు త్రాగు నీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు...



గుడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి ఎంపీడీవో పద్మ,తహసిల్దార్ మధు హాసిని, మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య,దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు,పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జనంసాక్షి @ పి.ఏ.పల్లి



# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం

**టేకులపల్లి, మార్చి 28 (జనంసాక్షి):**
జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, ఎస్ ఎల్ బిల్లులను విడుదల చేయాలని, డి ఎ, పి ఆర్ సి ను ప్రకటించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని టేకులపల్లి పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు.పొదిలి సత్య నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పి ఆర్ టి యు టేకులపల్లి మండల శాఖ అధ్యక్షులు జి మోతిలాల్ మాట్లాడుతూ ఆదాయం పన్ను చెల్లించి దాచుకున్న సొమ్మును తిరిగి తీసుకొనుటకు నెలలు, సంవత్సరాలు, పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే హైకోర్టులకు వెల్లి మా సొమ్మును మాకు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేయవలసిన దుస్థితి ఏర్పడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు టి రవీందర్, ప్రధాన కార్యదర్శి బి. రమేష్ బాబు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. బాలు, పి ఆర్ టి యు నాయకులు బి హతిరం, మూడు రమణ, బి.శంకర్, మురళి ధర్రావు, వెంకటరెడ్డి, రవీందర్, రిటైర్డ్ సీఐ జార బిక్షం, మండలంలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ..

మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఆస్తి పన్ను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని . ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని, గడువులోగా ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి పాటు పడాలని ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి అని, ఖమ్మం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక బిల్ కలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉంటుంది అని ఉదయం 9నుండిరాత్రి8వరకు మా సిబ్బంది సేవలు అంది స్తారు అని డిజిటల్ చెల్లింపు సదుపాయం ఆఫీసుకు రావ లసిన అవసరం లేకుండా ఫోన్ పే , గూగుల్ పే ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా పన్ను చెల్లించుకునే అవకాశం ఉంది అని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు.



# సి.ఐ శీను నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టి.ఆర్.జి.ఎస్ నాయకులు

**నాగార్జునసాగర్,మార్చి 28(జనంసాక్షి) :**
నాగార్జునసాగర్ సర్కిల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీను నాయక్ కు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ లతో కలిసి ఆ సంఘం నాయకులు శుక్రవారంనాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజన ప్రజలు అత్యధికంగా నివసిస్తున్నారని గిరిజన చట్టాలను అమలు చేయడంలోనూ గిరిజనులకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ సహకారం అందించాలని కోరారు అనంతరం సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎస్సై నుంచి సీఐగా ప్రమోషన్ పొందిన సిఐ శీను నాయక్ ను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.ఆర్.జి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర రాజు నాయక్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలునాయక్, రమావత్ రమేష్ నాయక్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ ముని నాయక్,నియోజకవర్గ సలహాదారులు జటావత్ రాములు నాయక్, పెద్దవూర మండల అధ్యక్షులు శ్రీను నాయక్, రఘునాయక్, కుర్ర నాగ నాయక్,రమావత్ శంకర్ నాయక్, కుర్ర మోహన్ నాయక్, కుర్ర జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోలు గ్రామంలో నిర్వహించే ఎడ్ల పందేలాకు మొదటి బహుమతి ప్రకటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

**గుర్రంపోడు మార్చి 28 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం, కొప్పోలు శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం (జాతర)సందర్భంగా వద్దిరెడ్డి గూడెం స్టేజీ దగ్గర లిమాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డిలి, తేలుకుంట్ల రవి,రామకృష్ణ మరియు పలువురు కొప్పోలు గ్రామ ప్రజలు పాండన్న ని మొదటి బహుమతి ప్రకటించమని అడగ్గానే చేద్దామని ఎడ్ల పందేలాకు 25000/- ప్రకటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న.





# అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు

## డిపో మేనేజర్ మురళీకృష్ణ

**భువనగిరి కలెక్టరేట్, మార్చ్ 28 (జనంసాక్షి)**
బస్టాండ్ లో వ్యాపారులు ఎం ఆర్ పి ధరల కె విక్రయించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటానని ,డిపో మేనేజర్ మురళీకృష్ణ స్పష్టం చేశారు. భువనగిరి బస్టాండ్ లోని వ్యాపార సముదాయాలను తనిఖీ చేశారు. బదిలీపై వచ్చిన యాదగిరిగుట్ట డిపో నూతన మేనేజర్ వ్యాపార ఇతరత్రా అంశముల పై ఆరా తీశారు. బస్టాండ్ పరిసరాలలో పారిశుధ్యం పై పలు సూచనలు చేశారు. బస్టాండ్ లో ప్రయాణికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అసి స్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి ఇతర ఆర్టీసీ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# మేకల నాగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు:మార్చి 28(జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కేంద్ర పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో ఏర్పాటుచేసిన మేకల నాగిరెడ్డి పంచమ సంతాప దినం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మేకల నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.మేకల నాగిరెడ్డి అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కమతం జగదీశ్ రెడ్డి, మేకల కోటిరెడ్డి,వేముల యాదయ్య,కూనూరు సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

**చిలుకూరు,మార్చి 28(జనంసాక్షి):**
ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి రామారావు, బజ్జూరి రవీందర్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలు సందర్భంగా శుక్రవారం బేతవోలు గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదరా భావంతో మెలగాలన్నారు. కులమతాలకు భేదం లేకుండా పండుగలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంషుద్దీన్, బెజవాడ లక్ష్మీనారాయణ, ముస్లిం సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.



# స్థానిక ఎమ్మెల్యే జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## ఇంటి స్థలంతో పాటు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## జర్నలిస్టుల పోరాటానికి అండగా ఉంటాం

## గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



**మోత్కూర్ మార్చి 28 (జనంసాక్షి ):**
పాత్రికేయులకు స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఇచ్చే వరకు జర్నలిస్టుల పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో జర్నలిస్టులు చేస్తున్న ధర్నాకు సిపిఎం పార్టీ మండల కమిటీ మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.... పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచ్చితంగా వేలాది ఎకరాలు ఇస్తున్నాయి కాని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోగా, ఇచ్చిన స్థలాన్ని సమస్య పరిష్కరించి వారికి కేటాయించడంలో స్థానిక ఎమ్మెల్యే మీనమేషాలు లెక్కిస్తుంనారని విమర్శించ్చారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబమైన మీడియా తన న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతుంటే పట్టించుకోక పోవడం పై, ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ గారు తక్షణమే స్పందించి న్యాయమైన సమస్యను పరిష్కరించి ఇండ్ల స్థలాలు ఇప్పించాలని, ఆయన ఇచ్చిన హామీ మేరకు ఇండ్లు కూడ కట్టించి ఇవ్వాలని కోరారు. న్యాయమైన వారి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు వారి పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేసిన బిగాదరి అనుష!!

**గాదరి అనూష అను అభినందించిన తెలుగు రాష్ట్రాల ఎంపీలు**




**కనగల్లు. మార్చి 28 (జనంసాక్షి) :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక విభాగం జాతీయ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ సెంటర్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది కళాకారులకు ధూమ్ ధామ్ చేపట్టారు. మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన గాదరి ఎల్లయ్య -యాదమ్మల రెండవ కూతురు గాదరిఅనుష చిన్నతనము నుంచే , సాంస్కృతిక కలలో ప్రతిభ కనబరుస్తూ భారతదేశంలో చెల్లుబాటయే కరెన్సీ నోట్ల పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ను చిత్రీకరించి అనుష తన ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది . ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ తెలుగు రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రవు, వ కులాభరణం కృష్ణమోహన్రావు, అప్పలనాయుడు, తెలంగాణ ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న, జాతీయ అంబేద్కర్ సాంస్కృతిక విభాగం కన్వీనర్ గట్ట గళ్ళ సంజీవ, హెూల్లల వాణి, చెరుకు మల్లిక, ముక్కెర సంపత్, రామంభ భరత్, రేవానే గంగ, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ఆమెను అభినందించి, శాలువా, ప్రశాంత పత్రాలతో సత్కరించారు.



# క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది గాలి రవికుమార్ గౌడ్..

**గుర్రంపోడు మార్చి 28 (జనంసాక్షి)**
క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ నాయకులు వెలగపూరి కరుణాకర్ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం వలన క్రీడాకారుల మధ్య స్నేహభావం పేరుగుతుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రికెట్ నిర్వాహకులు షేక్ మౌలానా,వెలుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయి నంచి 26 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాల చిన్న సత్తయ్య యాదవ్,షేక్ సయ్యద్ మియా,పగిళ్ల లాలయ్య, గుండెబోయిన కిరణ్,చాడ చక్రవర్తి,మన గ్రోమోర్ మేనేజర్ వడ్డెగోని సైదులు గౌడ్,రావుల ఏడుకొండలు గౌడ్,కూనూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య, వెలుగపూరి రాంబాబు రావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామనవమి వేడుకలకు ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో జరుగు శ్రీరామ నవమి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మందిర కమిటీ సభ్యులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, కోశాధికారి సోమా అశోక్, కమిటీ సభ్యులు వాసా చంద్ర శేఖర్,సోమ సుమన్ తదితరులున్నారు.

# అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేయొద్దు

**కక్ష సాధింపు, బెదిరింపులు, బ్లాక్ మెయిల్ కోసం ఉపయోగించొద్దు**

**చట్టాన్ని అవసరమైన పరిస్థితుల్లోనే వినియోగించాలి**

**ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్**



**మర్రిగూడ, మార్చి 29 (జనంసాక్షి)**
ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా చూడాలని ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ కోరారు, రాజకీయకక్షల కోసం,బ్లాక్ మెయిల్ కోసం వినియోగించరాదని అవసరమైన పరిస్థితుల్లోనే వినియోగించేలా చూడాలని ఆయన కోరారు, కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం సెటిల్మెంట్ల కోసం అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అమాయకులపై నిర్దాక్షణంగా చట్టాన్ని ఉపయోగించి దుర్వినియోగం చేస్తున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు కోరారు.

# ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ,జనంసాక్షి:**
ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం అనంతగిరి మండల అభివృద్ధిలో భాగంగా అమీనాబాద్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5 లక్షల నిధులతో వారు నాయకులతో కలిసి సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభివృద్ధికి ఎక్కడా రాజీ పడడం లేదని,అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.పద్మావతి రెడ్డి నాయకత్వంలో అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,సీనియర్ నాయకులు దేగా కొండయ్య,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, అనంతగిరి పిఎసిఎస్ డైరెక్టర్ బోడేపూడి సత్యనారాయణ,అమీనాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ చిలకముడు శ్రీనివాసరావు,గ్రామ కార్యదర్శి,దస్తగిరి,సాదే కోటేశ్వరరావు, దేవపంగు కృష్ణ,బత్తిని రాజయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా టీచర్స్ బెనిఫిట్స్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**యస్.టీ.యూ,టీ.యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్**

**టేకులపల్లి, మార్చి 28( జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ టీచర్స్ కు ఉద్యోగవిరమణ తర్వాత అందవలసిన పెండింగ్ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని యస్.టీ.యూ, టీ.యస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానంద్ గౌడ్ డిమాండ్ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న మేకల జ్యోతి రాణి ఉద్యోగ విరమణ ఈ నెల 31 న చేయవలసి వుండగా ముందస్తుగా శుక్రవారం (28.03.2024) న పాఠశాలలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎస్ బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పొగాకు లక్ష్మి అధ్యక్షత వహించగా,టేకులపల్లి ఎం ఈ ఓ అజ్మీర జగన్ సారధ్యం వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాక్టో చైర్మన్ సదానంద గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం టీచర్స్ కు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్,జీ.పీ.యఫ్. ను వెంటనే అందచేయాలన్నారు.చిత్త శుద్ధి అంకిత భావంతో పని చేస్తే ఖచ్చితంగా గుర్తింపు వస్తుందనీ, జ్యోతి రాణి గతంలో వివిధ పాఠశాలలో విధులు నిర్వహించి ప్రభుత్వంచే పొందిన అవార్డులను గుర్తు చేసారు.ప్రతి ఉపాధ్యాయులు జ్యోతి రాణి ని ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తులు సూచించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విద్యా బుద్ధులు నేర్పించిన జ్యోతి రాణి గురువును ఘనంగా సన్మానించారు.జిల్లా విద్యాశాఖ నుండి మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజ శేఖర్ మాట్లాడుతూ జ్యోతి రాణి వివిధ పాఠశాలలో చేసినసేవలు,వాటికి గుర్తింపుగా వచ్చిన అవార్డ్ ను ఒక పుస్తక రూపంలో పొందుపరచి అందిస్తే భావి తరాల ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని విద్యాబోధనకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కేవలం 9 నెలలుగా బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పాఠశాలను ఎంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అనతి కాలంలోనే పాఠశాలకు వన్నెతెచ్చినందుకు గ్రామస్తులు పలువురు ఆమె చేసిన సేవలను కొనియాడారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను అందించడమే కాకుండా, చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలను, ప్రదర్శనలను చేపిస్తూ విద్యార్థులకు పాఠశాల పట్ల, విద్య పట్ల మక్కువ పెరిగే విధంగా తీర్చిదిద్దడం పదవి విరమణ చేయబోతున్న జ్యోతి రాణి కే దక్కుతుంది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా వ్యవహరించిన స్కూల్ ఇంచార్జి హెచ్ఎం జర్పల పద్మ, ఐ ఈ ఆర్ పి టీచర్ నీరజా షారోన్ సన్మాన పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు.జిల్లా సమ్మిళిత విద్యాశాఖ అధికారి సైదులు, అకడమిక్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,కొండలరావు, భద్రాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తాళ్లూరు వెంకటేశ్వరరావు, పాఠశాల స్థలదాత, ఎల్ ఎం బి బ్యాంక్ మాజీ చైర్మన్ దోర్నాల పాపారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదమూరు శ్రీనివాసరావు, ప్రతినిధులు పల్లపోతు సాయి, హంసరాజ్ జకోటియా,మొరిశెట్టి నరసింహారావు, ఎన్నారై డోనర్స్ అసోసియేషన్ ప్రతినిధి మిట్టపల్లి పాండురంగారావు, సమాజ సేవకుడు మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, కాంగ్రెస్ నాయకుడు బుర్ర ధర్మయ్య, దోర్నాల మోహన్ రావు, నారదాసు బిక్షమయ్య, కృష్ణ,నరసింహారావు, వెంకటేష్,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాధవరావు, సుబ్బారావు, చందర్, మంగీలాల్, లాల్ అహమ్మద్, హత్తిరామ్,బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ లోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొని జ్యోతి రాణిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చారు.





# అంగడిపేట మారమ్మ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

## క్రీడా పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

**పి.ఏ.పల్లి, మార్చి 28 (జనంసాక్షి) :** పి.ఏ.పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం ఉగాది,శ్రీరామనవమి సందర్భంగా మారమ్మ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలని ఆయన సూచించారు. ఆటలలో గెలుపు, ఓటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ టీమును గెలిపించడానికి ప్రయత్నించాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. అదేవిధంగా అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద జిల్లా సాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. మొదటి బహుమతి దాతగా డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి- 30016, రెండవ బహుమతిగా దాతగా వడ్లపల్లి శేఖర్ రెడ్డి -20016,మూడవ బహుమతిగా దాతగా బొల్లు సత్యనారాయణ-10016 లు బహుకరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల పరమేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి,గణపురం శంకర్, బొలిగొర్ల కొండల్, బొలిగొర్ల కోటేష్, జెల్ల బుచ్చయ్య,డీలర్ రమావత్ శీను నాయక్, వీరమల్ల సతీష్,ఉప్పల కోటేశ్వర్,కోపరేటివ్ డైరెక్టర్ మద్దిమడుగు అచ్యుత్,నిర్వాహకులు రమావత్ రాగ్య నాయక్, రమావత్ సంజీవ్, రమావత్ గోపి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# నడిమిగూడెం,బోడాయికుంట గ్రామాలలో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమం

✧ నీరును నిలువ చేసేందుకు రైతులు కృషి చేయాలి

✧ ఎంపీడీవో దీరావత్ శ్రీను



**ఆళ్లపల్లి మార్చి 28 (జనంసాక్షి)** నడిమిగూడెం, బోడాయికుంట గ్రామాలలో శుక్రవారం వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాలను నిర్వహించాడం జరిగిందాని ఎంపీడీవో ధీరావత్ శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షార్ఫ్ ఏపిఎం రామ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి వీరన్న పాల్గొని మాట్లాడుతూ... రెండు గ్రామాల్లో వాటర్ షెడ్డు యాత్ర ప్రారంభించడం గర్వకారణం అని అన్నారు. తొలుత ఇంకుడు గంతుల భూమి పూజ చేసిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. వాటర్ షెడ్ గ్రామంలోని భూమిని ఎత్తైన ప్రాంతం నుండి పల్లపు ప్రాంతం వరకు ప్రవహించే వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు వర్షం పడిన చోట నీటిని భూమిలో ఇంకింపచేసి భూమి కోతను అరికట్టే మెట్ట పంటలను సమృద్ధిగా పండించుకోవచ్చని అన్నారు. వాటర్ షెడ్డు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు సన్నాచిన్న కారు రైతులు మామిడి, జామ, సీత ,ఫలం నిమ్మ ,చింత, మామిడి పండ్లతో ప్రతి రైతు 5 ఎకరాల వరకు 100% సబ్సిడీతో మూడు సంవత్సరాలు పోషించుటకు కావలసిన నిధులు అందజేయబడుతుందని తెలిపారు. ప్రాంతంలో విలువ ఉండేలా ఇంకుడు గుంతలు చెక్ డ్యాం తదితర కార్యక్రమాలతో వర్షపు నీరును పునికి పుచ్చుకొని నిలువ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర, ఎంపీ ఓ సీతారామరాజు, ఏవో అనిల్ కుమార్, వెటర్నరీ డాక్టర్ వివేక్ ,ఏపీవో రఘునాథ్, టిఏలు శంకర్, శోభన్, కృష్ణమూర్తి గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.



# నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 28.( జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చినందుకు నేతాజీ యువజన సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్,మొగుదాల ప్రదీప్, జనగాం నర్సింహ,మొగుదాల సత్తయ్య,మురరిశెట్టి వెంకటయ్య,ఏపూరి సతీష్,ఎండి అక్బర్ అలీ,కొండ శ్రీనివాస్,ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్, ఎస్ కే పాషా, కారోబర్ ముత్యాల చంద్రకాంత్, బైకని నరేందర్, చిలివేరు శంకర్,రెవనపల్లి బిక్షం,రావుల ఆటో అంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎంఆర్పి తరలికే ఎరువులను విక్రయించాలి

### కోదాడ ఏడిప డి.ఎల్లయ్య



**కోదాడ, జనంసాక్షి:** మండల పరిధిలోని ఖానాపురం సహకార సంఘంను కోదాడ ఏడీడి ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. సహకార సంఘం తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్,సొసైటీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఈఓ వినోద్ తదితరులు ఉన్నారు.



# పి.ఏ.పల్లి మండల కేంద్రంలో నిరూపయోగకరంగా ఉన్న పార్క్..!

**పి.ఏ.పల్లి,మార్చి 28 (జనంసాక్షి)** పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్థానికంగా ఉన్న పార్క్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పార్క్ మొత్తం మెయింటెనెన్స్ లేక పూర్తిగా కంప చెట్లు,పిచ్చి మొక్కలతో నిండిపోయింది. స్థానికంగా ఉన్న ఈ పార్కు ప్రస్తుతం ఆర్ అండ్ ఆర్ పరిధిలో ఉందా .? లేక గ్రామపంచాయతీ పరిధిలో ఉందా అని అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. పార్కు అభివృద్ధి విషయమై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ దృష్టికి స్థానికంగా ఉన్న నాయకులు తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి నా వంతుగా పిల్లలు ఆడుకోవడానికి క్రీడా వస్తువులు, వాకింగ్ ట్రాకింగ్ సౌకర్యం,హైమాస్ట్ లైట్ వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతలోనే ఆయన బదిలీ కావడంతో పార్కు అభివృద్ధికి అటంకం కలిగింది. ఇప్పటికైనా మండల సంబంధిత అధికారులు జిల్లా పరిపాలన యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి పార్కును అభివృద్ధి పరచి,ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దాశవ్వకు అండగా ఉంటా

## గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 28. (జనంసాక్షి):** నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వకు గత ఎనిమిది నెలల నుండి వృద్ధాప్య పింఛన్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ దాశవ్వకు రూ.10 వేల ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య,ఉప్పల శ్రీను, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్, జనగాం నరసింహ, సండ శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

# రైతులకు పంటరాబడి , ఆదాయం పెంచాలి

## యువ నాయకులు తుమ్మల యుగంధర్ చేపట్టిన చేనుకు - సేవ కార్యక్రమంని ప్రారంభించిన : మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు



**రఘునాథపాలెం, మార్చి 28 (జనంసాక్షి)** రఘునాథపాలెం మండల పరిధిలోని మంచుకొండ - బూడిదంపాడు గ్రామాల్లో తుమ్మల యుగంధర్ చేపట్టిన చేనుకు - సేవ చెరువుల్లో పూడిక కార్యక్రమం ని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు పంటరాబడి , ఆదాయం పెంచాలి అనే ఉద్దేశంతో యువ నాయకులు తుమ్మల యుగంధర్ గొప్ప ఆలోచనతో ఈ కార్యక్రమం మొదలు పెట్టారని చెరువు పూడిక తీయడం ద్వారా భూగర్భ జలం సాంద్రత పెరుగడంతో పాటు నీటి ఎద్దడి నుండి రక్షించుకొనుటకు, సారవంతమైన చెరువు పూడిక మట్టి తమ పొలాలకు తోలుకోవడానికి రైతు సోదరులకు గొప్ప అవకాశం అని చెరువు పూడిక మట్టి తోలుకోవడం ద్వార చెరువుల పూడిక మట్టి వల్ల పొలాల్లో వినియోగం వలన వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు దోహద పడుతుందని చెరువు పూడిక మట్టి రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చునని,పూడిక మట్టి వాడకం వలన 50% రసాయనిక ఎరువుల యూరియా, డి ఏ పి వినియోగాన్ని తగ్గిస్తుందని, పంట దిగిబడి 15% %-% 20% పెరుగుతుందని, ఆ మేరకు రైతులకు ఆదాయం పెరుగుతుందని చెరువుల పోడికతీత కార్యక్రమం ద్వారా నేటి సామర్థ్యం పెరిగే భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడతాయి అని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దిప్లా నాయక్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రైతు సంఘం అధ్యక్షులు బద్రునాయక్, ఆగడాల నరసింహారావు, మంచు కొండ యువ నాయకుడు ఉపేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గం

## సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**బోనకల్, మార్చి 28 (జనంసాక్షి) :**
ఎస్ స్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ...ఎ స్సి కార్పొరేషన్ లో 2020-21 సంవత్సరం నుండి ఎంపికయిన లబ్ధిదారులకు రేపో మాపో రుణాలు ఈ ఆర్థిక సంవత్సరం మార్చి లో అకౌంట్ లలో జమచేస్తారని ఎదురు చూశారని అన్నారు. ఇది ఇలా ఉండగా అసలుకే ఎసరు పెట్టారని, కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడినట్లు గత నాలుగు సంవత్సరాలు ఊరించి నిధులు ఇవ్వకుండా సంవత్సరం పేరు మార్చి రాజీవ్ యువ వికాసం పేరున లబ్ధిదారుల నిరీక్షణకు నీళ్లుచల్లారని అవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో నైనా సబ్సిడీ నిధులు జమ చేస్తారనుకొంటే నాలుగు సంవత్సరాల నుండి ఎంపికయినా లబ్ధిదారులు దరఖాస్తులు ఆకస్మాత్తుగా కంప్యూటర్ సర్వర్ లో రిజెక్ట్ చేయటం వలన వారి నెత్తిన పిడుగు పడ్డట్టు అయిందని అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, ఇంకోవైపు వయోపరిమితి దాటి కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో కనీసం ఎస్ సి కార్పొరేషన్ ద్వారా నైనా స్వయం ఉపాధి పొందే యూనిట్ లు పెట్టుకొందామని దరఖాస్తు చేయగా అధికారులు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఆనాటి నుండి కళ్ళు కాయలు కాచే దాకా ఎదురు చూస్తున్నా...వారి భావి భవిష్యత్ కు రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకం రచించి తిరిగి మరలా వారినే దరఖాస్తు చేయమనడం హాస్యాస్పదం అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ లో జిల్లావ్యాప్తంగా వివిధ యూనిట్ లకు సుమారు 6 వేల మంది దరఖాస్తు చేశారని అన్నారు. నైపుణ్యం లేనివారిని నైపుణ్యం ఉన్న వారిని వేరుచేసి అంబేద్కర్ భవనంలో 01 జులై 2021 న ఇంటర్వ్యూ లు నిర్వహించదని తెలిపారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం సుమారు 600 మందిని ఎంపిక చేశారని, వారిలో నైపుణ్యంలేని వారికి శిక్షణ కూడా ఇచ్చారని అన్నారు. ఆఘ మేఘాల మీద 26 నవంబర్ 2022 న అందరికి కవరింగ్ లెటర్స్ ను కూడా ఇష్యూ చేసి నేటికీ సబ్సిడీ నిధులు అకౌంట్లలో జమచేయకుండా దరఖాస్తులను తిరస్కరించి, మరలా కొత్తగా దరఖాస్తు చేయమనడం దుర్మార్గమని అని దళిత మేధావులు, నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా గత 2020-21 నుండి ఎంపిక అయిన లబ్ధిదారులు దరఖాస్తు లను యధావిధిగా పునరుద్ధరించి సబ్సిడీ నిధులు మంజూరు చేయాలని మరలా వారు దరఖాస్తు చేయకుండా మినహాయించాలని కోరారు. ఇప్పటికైనా నిరుద్యోగుల ఆవేదన అర్థం చేసుకొని ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.






## త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందు

# రంజాన్ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
రంజాన్ మాసం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం చేస్తూ నెల అంతా ఆధ్యాత్మిక చింతనతో గడుపు తారు. ఈ సందర్భంగా వారు ఉపవాస దీక్షలో ఉండి కఠినమైన నియమాలను పాటిస్తారు వీటన్నిటిని వివరిస్తూ త్రివేణి పాఠశాల లో ఈ రోజు రంజాన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. త్రివేణి విద్యార్థులు కుల మతలాకు అతీతంగా పాటలు పాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శాంతి సహనం ఇస్లాం మూల సూత్రాలని వాటిని పాటించి సమాజంలో శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు అలాగే పాఠశాలలోని ముస్లిం విద్యార్థులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో అన్ని పండుగలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మత సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి. ఆర్. ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీహార్ బాలిక పై ఇటుక బట్టి

# యజమాని అఘాయిత్యం



**ఆత్మకూరు (యస్) జనంసాక్షి**
మండల పరిధిలో ని పాత సూర్యాపేట శివారు లో వున్న వెంగమాంబ బాలాజీ హాలో బ్రిక్స్ ఇటుకబట్టి యజమాని వెంకటరమణ మద్యం మత్తులో అందులో పనిచేసే బీహార్ కు చెందిన వలస కూలి కూతురు పై విచక్షణ రహితముగా లైగిక దాడి పాల్పడ్డాడు బాధితుల పిర్యాదు మేరకు ఆత్మకూరు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ఇటుక బట్టి యజమాని వెంకటరమణను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చునబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరులు వారిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి @ కొండమల్లేపల్లి**

# జిల్లా వ్యాప్తంగా ఉగాది నుండి 144 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు

**చంద్రుగొండ, మార్చి 28( జనంసాక్షి):**
జిల్లావ్యాప్తంగా ఉగాది నుండి 144 కేంద్రాలలో వరి కొనుగోలు ప్రారంభమవుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు తెలిపారు. శుక్రవారం మండల లో పురుగుమందుల ఫెర్టిలైజర్ షాపుల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని 17% తేమ ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఒక క్వింటాకు సన్నాలకు 2320 రూపాయలతోపాటు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని అదేవిధంగా దొడ్డు రకానికి 2,300 రూపాయలు చొప్పున రైతులకు వారి వారి ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతాయన్నారు. రైతులు వరి కోత మిషన్ తో వడ్లు పచ్చిగా ఉన్నప్పుడే కోయవద్దని సూచించారు. జిల్లా వ్యాప్తంగా యాసింగిలో వరి 65000 ఎకరాలలో మొక్కజొన్న 35000 ఎకరాలలో వేరుశనగ 1500 ఎకరా లలో మిర్చి 11,500 ఎకరాల లో సాగు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ 70 వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీతో డ్రిప్ పట్టా భూమి ఉన్న దరఖాస్తు చేస్తున్న ప్రతి రైతుకు అందజేస్తున్నామన్నారు. బీసీలకు 90 శాతం సబ్సిడీ తో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చున్నారు. మునగ సాగు ఈజీఎస్ ద్వారా చేసుకుంటే ఎకరాకు సంవత్సరానికి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు దఫాల వారీగా వారి బ్యాంకులో జమ అవుతాయని రైతులు సాగుకు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో మండల ఏవో వినయ్ పాల్గొన్నారు.



# మజీద్ ఏ నూర్ కమిటీ అధ్యక్షుడిగా ఎండి జాన్..

**తుంగతుర్తి మార్చి 28 (జనంసాక్షి)**
తుంగతుర్తి మజీద్ ఏ నూర్ కమిటీని గురువారం రాత్రి ముస్లింలు షబీఏ ఖదర్ సందర్భంగా స్థానిక మసీదులో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి జాన్ (విశ్రాంత ఉపాధ్యాయులు) ఉపాధ్యక్షుడిగా ఎస్కే లాలు. కోశాధికారిగా ఎస్కే అమీర్. జనరల్ సెక్రెటరీగా ఎస్కే నజీర్. ఎండి అబ్దుల్. జాయింట్ సెక్రటరీగా ఎస్కే కరీం. కమిటీ సభ్యులుగా ఎస్కే ఆటలు పీరా. ఎస్.కె మన్సూర్ అలీ. ఎస్ కే యాకూబ్. ఎస్ కే సిద్ధిక్. ఎస్కే అజీమ్. మసీద్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎస్ కే భాష. ఎస్కే అటల్ పీర. ఎస్ కే నజీర్ లు మసీద్ మౌజన్ గా ఆ ల్లి సాబ్ ఎన్నికయ్యారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**బోనకల్ ,మార్చి 28 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు రెండు గంటల పాటు నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే100 రోజులలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని,





కొన్ని పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా కొద్దిమంది రైతులకే ఇచ్చారని ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ నిరసన దీక్షలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, బోనకల్ మండల మహిళా సంఘం సభ్యురాలు తెల్లాకుల రజిని, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బోనకల్ పార్టీ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, చెన్నా లక్ష్మాద్రి, ఎస్కే సిలార్, రావినూతల శాఖ సభ్యులు జోనే బోయిన గురవయ్య, రామాపురం సీనియర్ నాయకులు కొండ నాగేశ్వరరావు, రాయన్నపేట నాయకులు వీరంకి ధనమూర్తి, ముష్టికుంట శాఖా సభ్యులు కొమ్మినేని పురుషోత్తం, ఏసుపొగు బాబు, బంక శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంచండి : శ్రీకాంత్, వై విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ ( లే అవుట్ రెగ్యులరైజేషన్ ) స్కీమ్ 25 శాతం రాయితీ గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ ఈఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో వివిధ కారణాలతో కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రతీ దరఖాస్తుదారుడిని అధికారులు పిలిచి వివరించగా అర్దం అయిరీతిలో తెలియజేయాలని డిమాండ్ చేశారు. వేల మంది దరఖాస్తుదారలకు పెండింగ్ లో వుండటానికి గల కారణాలను వివరించాలని కోరారు. ఫోన్ ల ద్వారా సమాచారం చెప్పడం, లేదా స్వయంగా సమస్య ఎక్కడ ఆగిందో వారికి వివరణలు ఇవ్వాలని కోరారు. చెరువు శిఖం భూములు, మున్నీరు బఫర్ జోన్లు భూములు, వాగులు, మరియు ప్రభుత్వ భూముల్లో కూడా వేసిన వెంచర్స్ లాంటి వాటిలో దరఖాస్తులు పరిస్థితి ఏమిటి అనేది కమిషనర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైట్ రేషన్ కార్డు వున్నవారికి 25 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భుక్యా శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్ వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎల్లంపల్లి వెంకట్రావు, నాగులు మీరా, ఇమామ్, నర్రా రమేష్, మెహరిన్నిసా బేగం, కె శ్రీనువాసురావు , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




## అంకితభావం తో పనిచేసిన ఎంపిఓ అల్లూరి పద్మ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి

**శాలిగౌరారం మార్చి 28 (జనంసాక్షి)**
శాలిగౌరారం ఎం పి ఓ గా పని చేసిన అల్లూరి పద్మ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శ%శీ%గా తీసుకోవాలని శాలిగౌరారం తహసీల్దార్ పి. యాదగిరి అన్నారు. ఎం పి ఓ పద్మ పదవీ విరమణ అభినందన సభ శాలిగౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి అధ్యక్షతన రైతు వేదికలో శుక్రవారం జరిగింది.సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న తహసీల్దార్ యాదగిరి మాట్లాడుతూ పద్మ అంకితభావం తో విధి నిర్వహణలో విసుగు చెందకుండా ప్రజలకు ఎంతో సేవల%శీ%దించడం అభినందనీయమన్నారు.ఎంపిడిఓ జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ పద్మ ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిందని, అధికారులకు, సిబ్బందికి ఒక మార్గదర్శకంగా పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి ఎం పి డి ఓ లాజర్ , శాలిగౌరారం ఎం ఈ ఓ మందుల సైదులు, డిప్యూటీ తహ సీల్దార్ వరప్రసాద్,నార్కెట్పల్లి కేతేపల్లి ఎం పి ఓ లు సుధాకర్, నాగలక్ష్మి,శాలిగౌరారం పి ఆర్ ఏ ఈ భరత్ చంద్ర,మండల వ్యవసాయ శాఖ అధికారి సౌమ్య శృతి, ఉపాధి హామీ ఏ పి ఓ జంగమ్మ, మనిమద్దె జడ్పి స్కూల్ తెలుగు పండిట్ మారోజు వెంకటాచారి, మండల పంచాయితీ కార్యదర్శులు,ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ పంచాయితీ సిబ్బంది,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు ప్రజలు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**శాలిగౌరారం మార్చి 20 (జనం సాక్షి)** శాలిగౌరారం లోని ఎస్ సి కాలనీ లో పేద కుటుంబానికి చెందిన



యువకుడు ఈర్ల సైదులు (35) ఇటీవల గుండెపోటు తో మరణించాడు. ఇతనికి భార్య కుమారుడు, కూతురు ఉన్నారు. సైదులు అకాల మరణం తెలుసుకున్న చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ సైదులు కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,శాలిగౌరారం మాజీ ఎం పి టి సి జోగు సైదమ్మ-శ్రీనివాసులు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధక్షులు వడ్లకొండ పరమేష్, జిల్లా నాయకులు చింత ధనుంజయ, ఓగోటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పాస్టర్ మృతి పై విచారణ సమగ్రంగా నిర్వహించాలి

**నిరసన ప్రదర్శన.. శాంతి ర్యాలీ**

**బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్రంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా బూర్గంపహాడ్ అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవుల ఐక్యత వర్ధి ల్లాలి... క్రైస్తవుల పై దాడులు అరికట్టాలంటూ నినాదాలు చేశారు.. వినత పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్టేషన్ ఇన్చార్జికి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం రాజమండ్రిలో ప్రవీణ్ ప్రగడాలపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి ప్రమాదంగా చిత్రీకరించడం దారుణమన్నారు. దాడికి పాల్పడి వారిని పట్టు కుని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతంగా కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మెండి భాస్కర్, డి శ్రీను, తాటి మహేష్, డి పెద్దారావు, వి.ఆశీర్వాదం, శెట్టి జాన్సన్, జాన్ మార్క్ జాన్సన్, పాల్ అభిషేక్, ప్రసన్న కుమార్, ఆదినారాయణ, నవీన్, ఆమోస్, వేణు కుమార్, విశ్వాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికుల తొలి విజయం

**రవాణా రంగ కార్మికుల చలో పార్లమెంట్ ఢిల్లీలో ధర్నాతో దిగివచ్చిన కేంద్రం**

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (AIRTWF) ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వై విక్రమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ అభినందనలు తెలియజేశారు. Uber/Ola/Rapido మొదలైన వాటికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఒక Appను ప్రారంభిస్తుందని గౌరవనీయులైన హెూం మంత్రి పార్లమెంటులో చేసిన ఓపెనింగ్స్ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ స్వాగతించింది. ప్రతిపాదిత యాప్ ప్రారంభం డ్రైవర్లు మరియు ప్రయాణీకుల కష్టాలను మరియు లోపాలను పరిష్కరించాలని మరియు గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలను కూడా చేర్చాలని ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది (పోర్టర్ అనేక నగరాలు మరియు పట్టణాలలో వస్తువులను రవాణా చేస్తుంది). గత 8 సంవత్సరాలుగా యాప్ను అభివృద్ధి చేయాలని ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది మరియు 24-03-2025న నిర్వహించిన చలో పార్లమెంట్ కార్యక్రమంలో ఇది ప్రధాన డిమాండ్లలో ఒకటి. మరుసటి రోజు హెూం మంత్రి పార్లమెంటులో ప్రభుత్వం "సహకర్ టాక్సీ"ని ప్రారంభిస్తుందని ప్రకటించారు. ఇది పోరాటానికి లభించిన విజయం. ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ గత 8 సంవత్సరాలుగా దీనిపై పనిచేస్తోంది. భారతదేశం మరియు విదేశాలలో సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు జరిపింది. 16-04-2017న నాగ్పూర్లో జాతీయ వర్క్షాప్ను నిర్వహించింది మరియు కొన్ని అధ్యయనాలు చేపట్టింది. తరువాత కేరళ ప్రభుత్వం కేరళ రాష్ట్ర మోటార్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా "సవారి" అనే Appను అభివృద్ధి చేసింది. డ్రైవర్లు, ప్రయాణీకుల ప్రయోజనం కోసం App ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ అన్ని విషయాలతో ఒక పత్రాన్ని తయారు చేసింది. మరియు ప్రధాన మంత్రి సహా ప్రభుత్వానికి చాలాసార్లు ఈ విషయం పై మెమోరండములు సమర్పించింది. Uber/Ola/Rapido/Porter మొదలైన యాప్ ఆధారిత కంపెనీలు డ్రైవర్ల రక్తాన్ని పీల్చుతూ, ప్రయాణీకులను వివిధ విధాలుగా దోపిడీ చేస్తున్నాయి. కంపెనీల దోపిడీ మరియు వేధింపులకు వ్యతిరేకంగా, ఆ కంపెనీలకు అనుబంధంగా ఉన్న డ్రైవర్లు ఢిల్లీతో సహా అనేక నగరాల్లో గతంలో సమ్మెలు చేశారు. కొంతమంది డ్రైవర్లు ఆత్మహత్య కూడా చేసుకున్నారు. చివరగా ప్రభుత్వం డిమాండ్ను అంగీకరించి సహకర్ App ను ప్రారంభించ డానికి ముందుకు రావడం అభినందనీయమని తెలియజేశారు.

# పేద ప్రజల ఆకాంక్షలు నెరవేరేవరకు నిరంతర పోరాటం

**○బిజెపి బిజెంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ○నేడు బిజెపి బిజెంసి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ○ హాజరుకానున్న ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ, జాతీయ సెక్రెటరీ యశ్వవార్**

**చంద్రుగొండ, మార్చి 28( జనంసాక్షి):**
నేడు చంద్రగొండ మండలం దామరచర్ల ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 3 వేల మంది ముఖ్య కార్యకర్తల తో సమావేశం నిర్వహించనున్నట్లు బిజెపి బిజె ఎం సి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ ,జాతీయ సెక్రెటరీ ఎస్ పవార్, తెలంగాణ అధ్యక్షులు సునీల్ యాదవ్ వర్కింగ్ కమిటీ మెంబర్ పీకే నరేష్ కుమార్లు హాజరవునున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ లో ఉన్న నిరుపేదల ఆకాంక్షలు నెరవేరేంతవరకు తమ పోరాటం ఆగదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉంటున్న నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇల్లు ,తాగునీటి సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పన ,గిరిజన మహిళ పూజారులకు వేతనాలు ,గిరిజన దేవాలయాలకు దూప దీప నైవేద్యాల కోసం నిధులు మంజూరు జరిగేంత వరకు బిజెపి బి జె ఎం సి ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందన్నారు. గిరిజన లకు జరుగుతున్న అన్యాయాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో ఎన్డీఏ దానికి మద్దతు ఇస్తున్న పార్టీలతో కలిసి అభ్యర్థులను నిలబెట్టి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో రాజులపాటి ఐలయ్య, కోడెమ్ సీతాకుమారి ,ముక్తి మల్లేష్, రాందాస్ ,కుంజ నాగేంద్రబాబు ,ఫైథా సోము, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సొసైటీలో రైతు సేవల విస్తరణ

## పంట రుణాల రెన్యూవల్‌తో 3శాతం వడ్డీ రాయితీ




**కారేపల్లి, మార్చి28 (జనంసాక్షి) :** కారేపల్లి సొసైటీలో రైతుసేవలను విస్తరించటం జరుగుతుందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 6677 మంది సభ్యులతో విస్తరించి ఉన్నారు. సంఘంలో 3301 రైతులకు రూ. 19.45 కోట్లు రుణాలు అందించామన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని దాని ద్వారా 3 శాతం కేంద్రప్రభుత్వం రాయితీ వస్తుందన్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకోని వారికి వడ్డీ రాయితీ రాక పోగా 13శాతం వడ్డీతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సంఘంలో 3792 మందికి రూ.19.46 లక్షల రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే కేవలం 1459 మందికి మాత్రమే రూ.5.50 కోట్లు 38 శాతం మందికి మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల ద్వారా రూ.39.25 లక్షలు లాభం ఆర్జించిదన్నారు. సంఘం పరిపాలన భవనంకు అదనపు గదులు, సంఘం ఆవరణంలో డీసీసీబీ బ్రాంచికి నూతన భవన నిర్మాణంకు మహాజన సభ తీర్మానించింది. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ సూపర్‌వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, ఎల్లంకి పాప, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, కోలేటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 నుండి కోట మైసమ్మ పవిత్ర బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి, మార్చి28 (జనంసాక్షి) :** ఉసిరికాయలపల్లి శ్రీకోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవాలు ఈనెల 31 నుండి నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాలచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలలో భాగంగా తొలి రోజు విఘ్నేశ్వర పూజ, అమృత మహామృత్యుంజయ పశుపతి హెూమం, రెండోవరోజు భ్రమరాంబసమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి జలబిందేల అభిషేకం, మహిళలచే సామూహిక కుంకుమార్చన 3వ రోజుమహాపూర్ణాహుతి, పవిత్రారోపణము ఉంటుందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఇల్లెందు పట్టణానికి చెందిన మార్గదర్శిని విద్యాసంస్థల యాజమాన్యం, కాకతీయ స్కూల్ యాజమాన్యం, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ సహకారంతో మూడు రోజులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు పాల్గని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సింగరేణి జీపీకి వీధి దీపాల వితరణ

## వితరణ చేసిన మేదరి టోనీ



**కారేపల్లి, మార్చి28 (జనంసాక్షి) :** సింగరేణి గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి స్తంభాలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) వీధి లైట్లను వితరణ చేశారు. శుక్రవారం రూ.10 వేల విలువైన వీధి దీపాలు, విద్యుత్ పరికరాలను కార్యదర్శి బీ.నిరంజన్‌కు అందజేశారు. ఈసందర్భంగా టోనీ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలోని ఏ ఒక్కరు ఇబ్బందులు పడకూడదని కులమతాలకు అతీతంగా వివిధ రూపాలలో ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో విద్యుత్ సమస్యలపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకరావటంతో ఆయన స్పందించి మండులవాడ, భరత్‌నగర్ కాలనీలు, సింగరేణి గ్రామంలో విద్యుత్ స్తంభాలు వేయించారన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానన్నారు.



# మాఫీపై మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవు - సీపీఐ(ఎం)

**కారేపల్లి, మార్చి28 (జనంసాక్షి) :** రైతు రుణమాఫీపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటమార్చి మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముంద్ల ఏకాంబరం, వజ్జా రామారావు విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ అధికారంకోసం ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ వాటి అమలుకు జీవో తెస్తున్నట్లు నాటకాలు ఆడిందన్నారు. ఆచరణలో పావువంతు కూడా చేయకుండా అన్ని చేసినట్లు ప్రకటనలు ఇచ్చుకోవటం అవివేకమన్నారు. రైతు భరోసా ఒక విడుత ఎగవేసిన ప్రభుత్వం, రైతు రుణమాఫీని 30 శాతం మందికి మాత్రమే చేసి పూర్తిగా చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించటం విచారకరమన్నారు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులకు మంత్రి ప్రకటన ఆశానిపాతంగా మారిందన్నారు. వరి ధాన్యంకు బోనస్ చాలా మంది రైతులకు ఇవ్వలేదన్నారు. పంటల దిగుబడి తగ్గి, పంట ధరలు రోజురోజుకు పడిపోతున్న రైతు బాధలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రైతును మోసం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ లపై రైతులను సమీకరించి పోరాటాలతో ప్రభుత్వానికి కనువిప్పుకల్గించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటి సీతారాములు, బోజెడ్ల గోవిందరావు, పాసిన్నినాగేశ్వరరావు, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

# భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరుకుందని, దీనిని పునర్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కదారి బిక్షం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనం నందు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి చేనేత అభయ హస్తం,పొదుపు నిధి,భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాగింగ్ వెంటనే అమలు చేసి, ఈ పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు. ఎప్పటి లాగే సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల సమక్షంలో లావాదేవీల గురించి చర్చించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. నేతన్నల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. సంఘ సభ్యులను అందరిని కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న సహకార సంఘ భవనం పునర్నిర్మాణం చేసుకోవడం వల్ల మరమగ్గాలను ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వెల్లడించారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి, బాలేన మల్లయ్య, నరసింహారావు, అప్పం శ్రీనివాస్ రావు ,రాపోలు గిరీష్ కుమార్,గండూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్ , ముశం హరి, యలగందుల సాయి నేత,మోత్కూరి మధు, యలగందుల లక్ష్మయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో సీసీ రోడ్ల నిర్మాణం



**సంస్థాన్ నారాయణపురం మార్చి 28. (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామ పంచాయతీ లోని దేశ్య తండాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారం తో ఎన్ ఆ ర్జీ యస్ నిధుల ధ్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది ఈ యొక్క సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య అతిథులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ అలీ ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరెంటోతు ప్రజ్ఞా నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఏపూరి సతీష్ నారాయణపురం మాజీ సర్పంచ్ కొనిరెడ్డి నర్సింహ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాచకొండ రమేష్ కంకణాలగూడెం మాజీ సర్పంచ్ శైలజ సత్య నారాయణ కంకణాలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలకృష్ణ , ఐ ఎన్ టి యు సి స్టేట్ ఉపాధ్యక్షుడు ఇదా శంకరయ్య,కద్దాల నర్సింహ, బూరుగు అంజయ్య,సిరిపంగి పెంటయ్య, కద్దాల చంద్రయ్య, దారావత్ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి మాధవ రెడ్డి, కద్దాల కిషోర్, పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అకృత్యం..

- మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డ ఇటుక బట్టీ యజమాని
- పాతసూర్యాపేట వెంగమాంబ బాలాజీ హాలో బ్రిక్స్ వద్ద ఘటన.
- బతుకుదెరువు కోసంఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన మైనర్ బాలిక
- మద్యం మత్తులో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డ వైనం...
- పోలీసుల అదుపులో ఇటుక బట్టి యజమాని వెంకటరమణ
- ఫోక్సో, లేబర్ యాక్ట్, జువైనల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు..





**ఆత్మకూరు ఎస్.. మార్చి 28 (జనంసాక్షి)**

ఒరిస్సా రాష్ట్రం నుంచి బతుకుదెరువు కోసం ఇటిక బట్టిలో పనిచేసేందుకు వచ్చిన మైనర్ బాలికను మద్యం మత్తులో ఇటుక బట్టి యజమాని అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం పాత సూర్యాపేట శివారులో గల వెంగమాంబ బాలాజీ హాలో బ్రిక్స్ వద్ద జరిగిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం సాయంత్రం వెంగమాంబ బాలాజీ ఇటుక బట్టి యజమాని గోగినేని వెంకటరమణ మద్యం మత్తులో ఉండి తన బట్టిలో పనిచేస్తున్న 15 ఏళ్ల మైనర్ బాలికను నీవు ఉత్సాహంగా పనిచేస్తున్నావు నీకు స్వీట్ ఇస్తానంటూ తన రూమ్ లోకి పిలిపించాడు. బాలిక రూంలోకి వచ్చిన వెంటనే తలువు పెట్టి అత్యాచారానికి యత్నించాడు. భయంతో కేకలు వేస్తూ తలుపులు తీసుకొని బాలిక బయటకు వచ్చి%శీ%ది. మైనర్ బాలిక తన కుటుంబ సభ్యులకు జరిగిన విషయం చెప్పింది.కుటుంబ సభ్యులు యజమానిపై అగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఏదో రకంగా నచ్చ జెప్పేందుకు ఇటుక బట్టి యజమాని ప్రయత్నించాడు. ఒక సందర్భం లో డబ్బులు ఎర చూపి వినక పోవడం తో బెదిరింపుల కు ప్రయత్నించినట్లు తెలిసింది. గురువారం సాయంత్రం బాలిక తల్లిదండ్రులు ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటన వెంకట రమణ పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారించాడు. ఇటుక బట్టి యజమాని వెంకటరమణ మైనర్ బాలికను అత్యాచారానికి యత్నించిన విషయం స్థానికుల తో మాట్లాడారు. ఒరిస్సా నుండి పనిచేసేందుకు వచ్చిన కూలీలపై ఇలాంటి అత్యాచారం చేయడం బట్టి యజమానిపై చర్యలు తీసుకోవాలని విచారణ లో చెప్పడంతో ఎస్సైవెంటనే ఉన్నతాధికారుల సూచన మేరకు అత్యాచారానికి పాల్పడిన వెంకటరమణ పై పోక్సో, లేబర్ యాక్ట్, జువెయినల్ , తదితర సెక్షన్ ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం బాధితురాలినీ బరోసా సెంటర్ కు తరలించి అత్యాచారం సంఘటనపై వాంగ్మూలం తీసుకొని రికార్డు వాగ్మూలం ను న్యాయ మూర్తి ముందు సమర్పించనున్నట్లు తెలిపారు. నిందితుడు వెంకటరమణను శుక్రవారం అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు.

**నిందితుడు వెంకటరమణ అక్రమ దందాలలో దిట్ట**

గత 14 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు వచ్చిన గోగినేని వెంకటరమణ సూర్యాపేట పరిసర ప్రాంతాల్లో ఇటువంటి వ్యాపారానికి తెరలేపాడు. పాత సూర్యాపేట శివారులోని సుమారు పది ఎకరాల్లో ఇటుక బట్టీల దందా ప్రారంభించాడు. నెమ్మికల్, పాత సూర్యాపేట, ఎను బాముల గ్రామాలలోని చెరువుల నుండి రాజకీయ నాయకుల అధికారుల కు ముడుపులు ఇచ్చి నల్లబట్టి దందా జోరుగా కొనసాగించేవాడు. భారీ స్థాయిలో ఇటుక బట్టీలు ఏర్పాటు కొనసాగిస్తున్నాడు. ఇటుక బట్టీల నుండి వచ్చే దట్టమైనపొగ, డస్ట్ కారణంగా పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు పాడైతున్నాయని ఉన్నతాధికారుల క్రితం రైతులు ఫిర్యాదు చేసిన అధికారులను మంచిగా చేసుకొని బట్టి యజమాని వెంకటరమణ 14 ఏళ్లుగా తన చీకటి అక్రమ దందాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఇటీవల దుబ్బ తండాకు చెందిన ఒక వికలాంగుడు బట్టి సమీపంలో మేకలు వేపుతుండగా అమానుషంగా వెంకటరమణ తీవ్రంగా దాడి చేసి గాయపచినట్లు దుబ్బ తండావాసులు ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు మరెన్నో వెంకటరమణ చేసినట్లు డబ్బు, పలుకుబడితో అధికారులు మచ్చిక చేసుకుని తను చేసే తప్పుడు పనులను మాఫీ చేసుకునేవాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒరిస్సా, బీహార్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుండి కూలీలను తీసుకొచ్చి ఎట్టి చాకిరి చేయించు కోవడం పసిపిల్లలతో పనిచేయించుకుంటున్నాడని పరిసర ప్రాంతాలు రైతులు ఆరోపిస్తున్నారు. వెంకటరమణ అండ చూసుకొని ఐలాపురం, కోటి నాయక్ తండ ,నెమ్మికల్, పాత సూర్యాపేట, గ్రామాల పరిధిలో భారీగా ఇటుక బట్టీల దందా అందులో చిన్నపిల్లలతో పని చేయించుకోవడం కొనసాగుతుందని ఉన్నతాధికారులు ఇటుక బట్టీలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పంట పొలాలు రక్షించాలని కోరుతున్నారు.



## తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన పిఆర్‌టియు

**బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పి ఆర్ టి యు ఉపాధ్యాయులు పెండింగ్ జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, ఎస్ ఎల్ బిల్లులు విడుదల చేయాలనీ, డి ఎ, పిఆర్సి ప్రకటించాలని పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండల తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమహిళా కార్యదర్శి కె పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.బాబూరావు, వై. ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు, టి.ఈశ్వర్, బి రామారావు, మండల మహిళా ఉపాధ్యక్షులు డి.పద్మజ, కోశాధికారి బి రమేష్, ఎల్ ఎఫ్ ఎల్. ప్రధానోపాధ్యాయులు టి. కిషన్ రావు, వీరేశం ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి జగన్ పాల్గొన్నారు.

## రైతులపై దాడులకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రంలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు చేస్తున్న వారిపై దాడి చేసి రైతుల శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు మండారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతుల శిబిరాలను తొలగించి అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ కెయం దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా పీఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం రైతుల శిబిరాలను ధ్వంసం చేసి, కేసులు పెట్టారని అన్నారు.రైతులపై పెట్టిన కేసులను వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో మరిన్ని పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కు నుకుంట్ల సైదులు, ధని యాకుల శ్రీకాంత్,దాసరి శ్రీనివాస్, దేసోజు మధు, వీర బోయిన లింగయ్య, బోల్క పవన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా గిరి శర్మ ఎన్నిక



**గుర్రంపోడు: మార్చి 28 (జనంసాక్షి)**

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య వైదిక బ్రాహ్మణ పరిషత్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొప్పల్ గ్రామానికి చెందిన చేపూరు పురోహితులు గిరి శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పోతునూరు గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకర చార్య వైదిక బ్రాహ్మణ పరిషత్ బ్రాహ్మణ సంఘం నిర్వహించిన సమావేశంలో సమావేశ కమిటీ పెద్దలు శ్రీనివాస్ శర్మ బ్రాహ్మణుల సమక్షంలో గిరి శర్మ నియామక పత్రాన్ని అందుకున్నారు. గిరి శర్మ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నా ఎన్నికకు సహకరించిన శ్రీనివాస్ శర్మ కు నూతన అధ్యక్షులు మోహన్ శర్మకు బ్రాహ్మణ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కేటాయించిన సందర్భంగా సాగర్ నియోజకవర్గం లోని బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, బ్రాహ్మణ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గిరి శర్మ సాగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నియామకం పట్ల గుర్రంపోడు మండల బ్రాహ్మణ సంఘం సభ్యులు అభినందించారు.

## గోర్ బోలి భాషను గుర్తించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గిరిజన సంఘాల నాయకులు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ఎన్నో ఏండ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్న నాయక్ , మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి.ధారాసింగ్ అన్నారు.లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు.గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్య నాయక్, అజయ్ నాయక్, జి.హుస్సేన్ నాయక్, వి.వెంకన్న నాయక్, తావుర్య నాయక్, అమ్రు నాయక్, పాండు నాయక్, మహేందర్ నాయక్, బి. సైదా నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.